Literacy for a Billion

Movie: Chaitanya
Year: 1991

Song: Vaise Toli Vasautatadu
Lyricist: Veturi Sundararama Murthy

వయసే తొలి వసంతాలాడు
వాలు పొద్దుల్లో
సొగసే చలి సరాగాలాడు
సందె ముద్దుల్లో

మనసే ఒక సవాలైపోయే
మల్లె మొగ్గల్లో
పిలుపే తొలి ఫిడేలైపోయే
పిల్ల సిగ్గుల్లో

మనకొద్దీ వాయిదాలు
పరువాలే జీ తాలు
కుర్రకారుల్లో కొత్త ట్యూన్సు
జార డిచావా లేదు ఛాన్సు

వయసే తొలి వసంతాలాడు
వాలు పొద్దుల్లో
సొగసే చలి సరాగాలాడు
సందె ముద్దుల్లో

క్వస్తే ఖలేజాలు చూపే
కాళ్ళి మార్కు యువతులం

న్వస్తే సరోజాలు పూసే
వయ్యారాల వనితలం

సూర్యుణ్ణే హలో అంటాం
చంద్రుణ్ణే ప్రియా అంటాం
ఇంద్రుణ్ణే ఛలో అంటాం
స్వర్గంలో మకాం వేస్తాం

భామ తన్నింది ప్రేమ పుట్టింది
పలపుల క్రియల్లో

వయసే తొలి వసంతాలాడు
వాలు పొద్దుల్లో
సొగసే చలి సరాగాలాడు
సందె ముద్దుల్లో

సరసంలో కులాసాలు చేసే
శృంగారాల పురుషులం హా హా
సమరంలో భరోసాలు చూపే
ఝాన్సీరాణి గురుతులం

మానండీ యురేకాలు
మాటల్లో మజాకాలు
ఎదిరిస్తాం తడాఖాలు
ఎగరేస్తాం పతాకాలు

యుగం మారింది
జగం మారాలి

వయసే తొలి వసంతాలాడు
వాలు పొద్దుల్లో
సొగసే చలి సరాగాలాడు
సందె ముద్దుల్లో

మనసే ఒక సవాలైపోయే
మల్లె మొగ్గల్లో
పిలుపే తొలి ఫిడేలైపోయే
పిల్ల సిగ్గుల్లో

Literacy for a Billion

మనకొద్దీ వాయిదాలు
పరువాలే జీ తాలు

కుర్రకారుల్లో కొత్త ట్యూన్సు
జారా డిచావా లేదు ఛాన్సు

Disclaimer: PlanetRead does not own these lyrics and is not using them for any commercial purpose. For over 20 years, PlanetRead has been subtitling Bollywood songs for mass literacy. These lyrics are being offered as part of PlanetRead's literacy development initiative.